# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 18-04-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది.**

2 **ఇ – చెక్ ఇతివృత్తంతో రేపు "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని మంత్రి పి నారాయణ వెల్లడించారు.**

3. **సాగునీటి రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధ్యాన్యతనిస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.**

4. **వక్ఫ్ చట్టం ముస్లింల ప్రయోజనాలకు దోహదపడుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు.**

5. **త్వరలో ప్రకటించనున్న మెగా డీఎస్సీకి గరిష్ఠ వయో పరిమితిని పెంచుతూ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు.**

==========================

భగవద్గీత, భరతముని రచించిన నాట్యశాస్త్రానికి ఐక్యరాజ్య సమితి విద్యా, విజ్ఞాన, సాంస్కృతిక సంస్థ–యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సామాజిక మధ్యమం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన విషయమని అన్నారు.భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించిందన్నారు.భగవద్గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. దేశ జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు అని పేర్కొన్నారు.

---

ప్రతి నెల మూడో శనివారం ''స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్'' కార్యక్రమాన్ని విజయవంతంగానిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుకోవాలని పురపాలక శాఖ మంత్రి పి నారాయణ ఆదేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి మున్సిపల్ కమిషనర్లతో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహణపై మంత్రి ఈ రోజు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రేపు ఇ – చెక్ అనే ఇతివృత్తంతో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా దుకాణాలు ,ఇళ్లలో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పూర్తిగా సేకరించాలని మంత్రి సూచించారు.

---

సాగునీటి రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధ్యాన్యతనిస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల, బల్లిపాడు గ్రామాల్లో 1కోటి 71 లక్షల రూపాయలతో పంట కాలువల గ్రావెల్ రహదారి పనులకు నిన్న ఆయన శంకుస్థాపన చేసారు. బడ్జెట్ లో జలవనరుల శాఖకు ప్రభుత్వం 18వేల 19 కోట్ల రూపాయలు కేటాయించిందని మంత్రి పేర్కొంటూ,

వాయిస్ ( 31 సెకన్లు)

-----------------------------

విజయవాడ విమానాశ్రయ విస్తరణ పనులను జూన్ నాటికి పూర్తిచేయాలని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు అధికారులను ఆదేశించారు.

విజయవాడ విమానాశ్రయ పనులపై కేంద్రమంత్రి నిన్న ఢిల్లీలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ, ప్రస్తుతం విజయవాడ విమానాశ్రయం 12,961 చదరపు మీటర్ల విస్తీర్ణంతో ఉందని.. దీనిని 36 వేల చ.మీ.కు విస్తరించనున్నామని చెప్పారు. ఏటా 35 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా నిర్మిస్తున్నట్లు మంత్రి వివరించారు.

-----------------------------

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని విద్యుత్ టవర్ కూలిపోవడంతో నష్టపోయిన కొత్తపేట, ముమ్మిడివరం ఆక్వా రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. జిల్లాలోని రామచంద్రపురంలో విద్యుత్ టవర్ పునర్నిర్మాణ పనులను అమలాపురం పార్లమెంట్ సభ్యులు హరీష్ మాధుర్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,

వాయిస్ (27 సెకన్లు)

-----------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే “మన్ కీ బాత్” మనసులోని మాట కార్యక్రమం 121వ సంచిక ఈనెల 27వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది.“మన్ కీ బాత్” కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈనెల 25వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

-----------------------------

వక్ఫ్ చట్టం ముస్లింల ప్రయోజనాలకు దోహదపడుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి పేర్కొన్నారు. విజయవాడలోని బిజెపి కార్యాలయంలో వక్ఫ్ సవరణ చట్టం 2025 పై రాష్ట్రస్థాయి అవగాహన కార్యశాలను ఈరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

వాయిస్ (22 సెకన్స్)

-----------------------------

త్వరలో ప్రకటించనున్న మెగా డీఎస్సీకి గరిష్ఠ వయో పరిమితిని పెంచుతూ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. గరిష్ఠ వయోపరిమితిని 42 నుంచి 44 ఏళ్లకు పెంచినట్లు, వయసు లెక్కింపునకు 2024 జులై 1ని కటాఫ్‌గా తీసుకుంటామని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మినహాయింపు ఈ ఒక్కసారికే

లెక్కిస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన డీఎస్సీ నియామక ప్రక్రియకు గరిష్ఠ వయోపరిమితి 44 ఏళ్లకు అనుమతించడంతో చాలామంది దరఖాస్తు చేసుకున్న కారణంగా ఈ వెసులుబాటు కల్పించినట్టు ఆ ఉత్తర్వుల్లో తెలిపారు.

---------------------------

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవ కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణి స్త్రీలు, బాలింతతల్లులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. . పోషక విలువలుకలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం వలనకలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ,

వాయిస్ ( 24 సెకన్లు)

---------------------------

చారిత్రక కట్టడాలు, ప్రదేశాల పరిరక్షణ పట్ల అవగాన కల్పించే ఉద్దేశంతో ఈ రోజు ప్రపంచ వారసత్వ పరిరక్షణా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అమూల్యమైన వారసత్వ సంపదను పరిరక్షించవలసిన అవసరాన్ని గుర్తించిన స్మారక చిహ్నాలు, కట్టడాల పరిరక్షణ అంతర్జాతీయ మండలి–ఐసీఓఎమ్ఎస్ 1982 ఏప్రిల్ 18 వ తేదీన ఈ మేరకు తీర్మానం చేసింది. ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ 1983 సంవత్సరంలో ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడంతో అప్పటి నుండి ప్రతి ఏటా ఏప్రిల్ 18 వ తేదీన ప్రపంచ వారసత్వ దినోత్సవం నిర్వహిస్తున్నారు.

---------------------------

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సోమశిల కండలేరు జలాశయాల కింద రెండవ పంటకు వచ్చేనెల 5 వ తేదీ నుంచి నీటిని విడుదల చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. నెల్లూరులో జరిగిన జిల్లా సాగునీటి సలహా బోర్డు సమావేశంలో ఆయన నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 3లక్షల పైగా ఎకరాలకు 41 టిఎంసిల నీటిని కేటాయిస్తూ సాగునీటి సలహా మండలిలో నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. జిల్లాలో నీటిపారుదల పనులు కోసం ప్రభుత్వం 18 కోట్ల రూపాయలను విడుదల చేసిందని పేర్కొన్నారు. కాలువలలో పూడికతీత పనులకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు.

---------------------------

రాష్ట్రంలో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న 332 మండలాల్లోని 3,438 గ్రామాల్లో 67.31 కోట్ల రూపాయలతో వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు.అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి నిన్న ఆయన జిల్లాల కలెక్టర్లతో వేసవిలో తాగునీటి సమస్యపై దృశ్య మాధ్యమ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ, కరవు ప్రభావిత ప్రాంత మండలాల్లో ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేయడంతోపాటు అవసరమైన చోట్ల ప్రజల తాగునీటి అవసరాలు తీర్చాలని కలెక్టర్లను ఆదేశించారు.

=====================